శ్రీ రామానుజ చరిత్రము

శ్రీ

రామయాజిచరిత్రము.

ఇయ్యది

శ్రీమద్రాజమహేంద్రవరములో

మహారాజశ్రీ

శ్రీ రంమమూర్తి శ్రీ వెంకట సీతారామచంద్రరావు

ఒపెష్టర్ జమీన్దారువారి

ఇండస్ట్రియల్ జనానా స్కూలులో

ప్రధానాంధ్రోపాధ్యాయులగు

బ్రహ్మశ్రీ శ్రీపతి భాస్కరశాస్త్రిగారిచే

రచియింపబడి ప్రకటింపబడియె.

మొదటి కూర్పు 2000 ప్రతులు.

రాజమహేంద్రవరము

[illegible] ఇండస్ట్రియల్ మిషన్ ముద్రాక్షరశాలయందు ముద్రితము

1914.

వెల రు 0 4—0.

శ్రీ జయమస్తు.

శ్రీమదస్మద్గురు పరబ్రహ్మణే నమః.

పీఠిక.

శ్లో. సృష్టిస్థిత్యుపసంహార తిరోధానానుగ్రహాత్మకం
కృత్యంపంచవిధం యస్మాత్తస్మై నమశ్శ్వేతంశివం

సుజ్ఞజనులారా, శ్రీమద్భరతఖండంబున చెన్నపురీమండలంబు నందు విలసిల్లుచున్న గుంటూరుజిల్లా వంగోలుతాలూకా కొప్పోలు గ్రామవాస్తవ్యులును కమ్మకుల శిఖామణులును విబుధ వరేణ్యులు నగు ప్రకాశించుచున్న సింగమునేని శ్రీ రామానుజిగారు శ్రీమద ధ్యాత్మనిష్ఠాగరిష్ఠులై యుండియు? స్వయంతీర్ణః పరాన్ తారయతి? అనున్యాయంబున సమస్త జనుల మనంబులంగల జాతికార్పణ్యాద్య జ్ఞాన తమోవ్యాపారంబు లడంగించుటకై మహేంద్రోపన్యాసాది గ్రంథంబులు శ్రుతిస్మృతి పురాణాగమేతిహాసాదికములచే విలసిల్లు నట్లు జగద్వ్యాప్తినొందించియు సర్వజన సామరస్యంబగు కర్మ, ధర్మ మర్మజ్ఞానంబుల నాచరించుటకై శ్రీరామయజ్ఞంబును వైశ్వదేవంబును శ్రీరామసామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవంబును సర్వపండిత జనాహ్లాదకరంబగు సభలగావించియు లోకోపకారార్థమై పాటుపడుచున్నారన్న సంగతి సర్వజనవిదితమే గావున నేనిందునూతనముగ వివరింపవలసినది యేమున్నది. యైనను సత్కర్మ, జ్ఞానాభివృద్ధికై యత్నించునారు సుజ్ఞజనులందరు నింకను వీరు జేయబూనుకొనిన యజ్ఞాదులకు కావలయునట్టి సహాయములు చేయుచుందురని నాచే ప్రార్థితులు ఈమహామహునికి నంకితమిచ్చి ఈ చారిత్రమును ప్రకాశింపజేసితిని కాబట్టి యే తద్గ్రంథములు వలయువారలు శ్రీమద్రా,

హేంద్రపురవాస్తవ్యులగు బ్రహ్మశ్రీ మ॥ రా॥ రా॥ శ్రీ శ్రీపతి భాస్కర శాస్త్రిగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

సీ. కల్లూరినర్యు గా కామావధానులు సుగుణదివాకర్ల సోమయాజి యలచిల్కపాటి రంగాచార్యవర్యులు బ్రథితుడౌ శ్రీపతిభాస్కర కవి। మొదలైనసభ్యులు ముదముతో వైశ్వదేవంబు శ్రీరామ నామాజ్యసమ్య। పట్టాభిషేకంబు జొంపి శిరింగముసేని రామ్యా జిగారిచే రహిజెలంగ। నట్లుజేయుంచి కొపెప్పలునందుయాజి। చేత నుతులొంది యానంద జ్యేష్ఠబహుళ పంచమీయుక్తమగు భృగువాసరముకు స్వస్థలము రాజమహేంద్రంబు వచ్చిరెలమి.

ఇట్లు సుక విధేయసుధీ,

శ్రీపతి భాస్కరశాస్త్రి

రాజమహేంద్రవరము

ఇది గవర్నమెంటు చట్టప్రకారం రిజస్టరుచేయబడినది.

☞ యిందు పద్యముల సంఖ్య పొరపడినది గన్క సరిచూచిన మొదల వంశావళితో 146 పద్యములు తేలుచున్నవి. గనుక చదువరులు గ్రహింప బ్రార్థితులు.



శ్రీ

శుభమస్తు.

క. శ్రీమద్రామదనరు కొప్పోల్
గ్రామున రామ యజ్ఞకర్త్రు
సువంశస్తోమంబు పద్యఫణితిఁ
గ్రమహితుల సభను సన్నుతించెదను శివా

ఆకర్ణింపుము.

చ. చనాఫులకొమ్మ కమ్మకులజాతము సందభివృద్ధిఁ జెందు జ
న్నిదముల గోత్రవార్ధి రమణీయము సింగమునేనివంశ మం
దుదయము గన్నవారు పురుషోత్తము లార్యులు రామభక్తి సం
పదఁ జెలువొందు ధీరులు శుభావహులాశ్రిత కల్పవృక్షముల్ 2.

ఉ. శ్రీయుత తత్కులీనుఁడగు సింగమునేనివరేణ్యు
డాదినారాయణ యజ్ఞమాంబిక నిజార్ధశరీరిణియై
రహింప రామాయణకావ్యతత్పరత నాశ్రితపోషణతత్పరత్వమున్
శ్రేయముగాఁ దలంచి పడసెన్ పురుషార్థములిమ్ములాప్తులన్ 3.

క. ఆనఘునకునకు వేంకటరామయ్య జనించె నతఁడు రహి వేంకట
లక్ష్మమ్మను సత్కళత్రపు ఘనమహిమ వెలుంగు వంశదీపకుఁడగుచున్.

ఉ. ఆమహనీయ దంపతుల కందనుగా జనియించె సద్గుణ
గ్రామణి నాగసన్నుతుడు గోరన్న కృష్ణభక్తిధుర్యుఁడా
శ్రీమహితుండు స్వాంకముగ శ్రీరఘురాము ప్రతిష్ఠ జేసె
తద్గ్రామమునందె నాస్తికము ధ్వస్తతిగాంచె నటంచు నెన్నగన్ 5.

తే. గీ. అతులితాహింస దీక్షకు నాటపట్టు
సత్యసంపదకిమ్ము ప్రశాంతిసొమ్ము
బరగు కొప్పోలుగ్రామ నివాసియగుచు
ధరణి కోదండరామయ్య దనరుచుండు 6.

తే. గీ. ప్రతిభ కోదండరామయ్య యతనిభార్య
సతిపతివ్రత రామానుజమ్మ వెలయు
వీరలిర్వురు తపములు కోరి జేసి
సుతులనల్వుర గాంచిరి ప్రతనియుక్తి 6.

ఆనల్వురినామంబులు వివరించెద.

సీ. నంబెరుమాళ్ళును జ్ఞానైకనిష్ఠచే
నంబెరుమాళ్ళనే నమ్మికొల్చు
రామయ్యసద్గుణ స్తోమైకధుర్యుఁడై
రామయ్యయననొప్పు రమ్యనియతి
పెద్దకృష్ణయ్య తా బెద్దకృష్ణయ్యకు
బలసమృద్ధినటంచు ప్రోద్ధిగాంచు
చిన్నకృష్ణయ్య తా చిన్నికృష్ణమ్మయై
ధర్మసంస్థాపనత్వమునమించు
వరచతుర్విధ పురుషార్థసరణిగాంచు
నవని నాల్గుసముద్రంబులన వెలంగు
నలచతుర్వ్యూహముల భాతి నలరుచుండు
సోదర చతుష్టయము మైత్రితోడననర్చు 8.

తే. గీ. అందు రామయ్య కొప్పోలునందు రామ
సిద్ధ సామ్రాజ్య పట్టాభిషేకవైశ్వ
దేవసంకల్ప మొనరించితృప్తిగాంచి
జగతి సింగము నేనివంశ మునవెలయగా 9.

శా. ఈవాగ్ధాటి గభీరయుక్తి బలసాహిత్యాంచితా రూఢవిద్యావైశ
ద్యయశః ప్రభావములు శేషాహీంద్ర భాషాధిపుల్
వావిర్యాంబున నెన్న శేరనగ జెప్పన్ శక్యమే యేరికిన్
నైవారంబనితోచు మూర్ఖులకు శింగమ్మని రామ్యాఖ్యసిన్ 10.

సీ. స్థైర్యంబునందు మేరుధరముతుల్యంబగు
ధామదేవుని చేతవంగకున్న

సద్భక్తియుక్తికి సనకాదులెనగాంత్రు
విష్ణుభక్తుల దిట్టివేయకున్న
గాంభీర్యముకు పాలకడలిదీక్షైయుండు
నలసురాసురులచే నలగకున్న
వితరణమునకు దాత్రబలికరాగదదధీచి
యర్థిణో బలిహాసమాడకున్న
ననుచుసభలందు పండితులభినుతింత్రు
సాధుజన్నిధనుల గోత్రజలధిచంద్రు
భవ్యసింగమునేని సద్వంశవర్యు
శ్రేముషీభాజిగుణ రాజిరామయార్య 11.

క. సింగమునేని కులాంబుధికిం గువలయమిత్రు
డగుచు గీర్తిగనియె శిష్టాంగీకార
తసవనములంగృతికృత్యత
రహించెరామయ్యార్యుజుల్ 12

శా. రామయ్యార్యు పరోపకార సుకృతప్రఖ్యాత చారిత్రుఁడై
భూమిన్వర్థిలు పుత్రపౌత్ర నియతిన్ బుణ్యాత్ముఁడై
నానసంగా మహేంద్రులు పండితోత్తములు వేడ్కన్ మెచ్చగా
సద్గుణస్తోమ ప్రస్ఫుటకీర్తిచంద్రుడయి సాధుస్తుత్యతన్ రంజిలున్

ఉ. చిన్న ప్రాటలందు రిపుసింహాలగెల్చుచు సభ్యకోటిచే
మన్ననలొందుచుండుటయు మ రాజులతన్నిలసిల్లుచుండుటల్
చెన్నుగవీరికిన్ సహజ సిద్ధమునాట జగత్ప్రసిద్ధిగా
చెన్నువహించుచున్న యదిసింగమునేని గృహాంకమిద్ధరన్ 14

సీ. శ్రీపోప్పెలులోపల కోట్టాయినిర్మించి
వైశ్వదేవమొనర్చ వైభవమున
నాజ్యధారాస్ఫూర్తి నగ్నిహోత్రుని మ
తర్పణాదులనెల్ల దైవములను

సంతర్పణాదుల సర్వజనంబుల
సత్కారముల చేతసకలబుధుల
నిష్టకామ్యములిచ్చి యెల్లభాగవతుల
దానధర్మముల సత్కవులబుధుల
తగినదక్షిణలిచ్చి యధ్వర్యవరుల
జగతిదన్పుచు నవభృథస్నాతుడగుచు
నియతిజెలువొందు సింగమునేనిరామ
యాజసద్గుణరాజి విఖ్యాతిగాంచు 15

చ. తొలినృపకోటి జన్మములు తుల్యములెట్లగు కోటియైన
నిచ్చలుభుజియించు వారలికిచాలునటంచనువారె మాకు
గావలయు నెసంగుడంచడుగువారలు మందునకైనగాన
మీస్థలమున రామయాజి దగుజన్మము వైభవమెన్న శక్యమే 16.

శ్రీశుభమస్తు.

శ్రీ రామయాజిచరిత్రము.

సీ. శ్రీరమారమణీయ సేవ్యభవ్యపవిత్ర జన్మదములగోత్రజలధచంద్ర
సాధుసజ్జనపోష సద్గుణమణిభూష సత్యగాంభీర్య వాచాఫణీంద్ర
వేదశాస్త్రవినోద విద్వద్గణామోద వర్ణితాహ్లాదవైభవమహేంద్ర
మేరుభూధరధైర్యసారవిశ్రుతశౌర్యగౌరవస్తవనీయ్యకార్యసాంద్ర
వితతభవదీయచారిత్ర విస్తరించి
సీసఫణితి రచించెదచిత్తగింపు
భళిర విశ్రుతశేముషీభాజనుగుణ
రాజసింగమునేని శ్రీరామయాజి.

సీ. వాల్మీకిమొదలగు వరమునీంద్రులకెల్ల నేనామజపమునతో తృప్తిగల్గె
కాళిదాసాది సత్కవిబృందమునకెల్ల నే వంశవర్ణన నింపుగుల్క

బ్రహ్మాది దైవతవర్గంబునకు నెల్ల నాత్మీయమంత్రమై యమరు వెద్ది
భక్తులకిష్టసంపదలిచ్చి [illegible] చు చింతామణి ఖ్యాతి [illegible] లగు నద్ది
య [illegible] రున [illegible] నిన్ను
గణుతి సేయని [illegible] గను నె
ధ [illegible] శ్రుతి శేము [illegible] నుగుణ
రా [illegible] రామ [illegible] 2.

స ఆదినారాయ [illegible] య [illegible]
[illegible] తిరుపతి
కోదండరాము [illegible] తపోబ [illegible]
రామానుజ [illegible] ముని [illegible]
[illegible] జ్యోతిష్మ [illegible]
[illegible]
వేదశాస్త్రపురాణ [illegible]
[illegible]
[illegible] మానుము
[illegible]
[illegible] నుగుణ
[illegible] 3.

సీ. [illegible]
[illegible] నాతనికి [illegible] నుము
[illegible]
[illegible] నాతనికి [illegible] నుము
[illegible]
[illegible] నాతనికిం [illegible] నుము
[illegible]
[illegible] నాతనికిం [illegible] నుము
నను [illegible] నిను నన్ను [illegible]

నీవుదై వాంశభవుడవౌ నిక్కముగను
భళిర విశ్రుత శేముషీ భ్రాజినుగుణ
రాజిసింగము నేని శ్రీరామయాజి 4.

సీ. అతడు వన్యాహారి యితడుధన్యాచారు
డతనికంటె నితండెయధికుడగును
అతడు వాలినిగూల్చె నితడుగీలినివేల్చె
నతనికంటె నితండెయధికుడగును
అతడు కోతికిమిత్రు డితడునీతికిమిత్రు
డతనికంటె నితండెయధికుడగును
అతడువైరులగొట్టె నితడుకూరిరులనెట్టె
నతనికంటె నితండె యధికుడగును

రాముడాతండు జగదభిరాముడితడు
ననుచు నిన్బొగడుచుండుదురఖిల బుధులు
భళిరవిశ్రుత శేముషీ భ్రాజినుగుణ
రాజిసింగము నేని శ్రీరామయాజి 5.

సీ. అవ్వతాతయటంచు నాడనేర్చిననాడె
సత్యమేబల్కెడి శాంతనిధివి
తప్పటడ్గులుపెట్టు నప్పటినుండియు
ధర్మంబుదప్పని ధైర్యనిధివి
అక్షరగుణితంబు లందులాకేత్వంబు
దాకుత్వమియ్యని దానఖనివి
చదువుట వ్రాయుట లాదవునప్పటినుండి
బ్రహ్మవిద్యనెరుంగు ప్రౌఢమతివి
నీసుగుణములునేర్చి వర్ణింపవశమె
సలువకైనను వేనోళ్ళచిలువకైన
భళిర విశ్రుత శేముషీ భ్రాజినుగుణ
రాజిసింగము నేని శ్రీరామయాజి 6.

సీ. ఇచ్చెనాయర్థికి నికచాలుననుదాక
నేనిగపాడిగానిచ్చు నేర్పు
మెచ్చెనాతృణమైన మేరువుగా జేసి
మృదువాక్యపద్ధతి మెచ్చు నేర్పు
హెచ్చెనాసభలలో నెట్టియుక్తులునైన
నింతలింతలు జేసి హెచ్చు నేర్పు
తెచ్చెనాసురవర్త్మ దివ్యామృతంబైన
తివిరియత్నంబున దెచ్చు నేర్పు

నీకె చెల్లునటంచును నిఖిలసభల
నభినుతింతురు బిరుదుపద్యములగవులు
భళిర విశ్రుతశేముషీ భ్రాజిసుగుణ
రాజసింగము నేని శ్రీరామయాజి 7.

సీ. వేదశాస్త్రరహస్య విద్యలెల్లగ్రహించి
మతిననుష్ఠాన పద్ధతిరహించి
శ్రుత్యుక్తు లీశ్వరకృత్యంబుగ దలంచి
యందుకు ప్రభుసేనుడని నుతించి
సద్విద్యనిచ్చు నాచార్యుడేయనియెంచి
యాచార్యపాదంబు లాశ్రయించి
గురుడిచ్చు బ్రహ్మంబు గురుతునెమ్మదినుంచి
తన్ను తానెరుగుటాత్మనుగణించి

ప్రకృతిజనులకు సంసారివలెనటించు
నీరహస్యంబు వినుతింపనేరవశము
భళిర విశ్రుతశేముషీ భ్రాజిసుగుణ
రాజసింగము నేని శ్రీరామయాజి 8.

సీ. మదివిశిష్టాద్వైత మార్గమెల్ల నెరింగి
పంచసంస్కారసంధర్మమేది
శైవమత[illegible] సర్గమెల్ల నెరింగి

తాదృశచిహ్న విస్తరము నేది
శాక్తమతాచార సర్గమెల్ల నెరింగి
వామదక్షిణవృత్త ఘనుతు లేది
చతురగాణాపత్య మతసారము గ్రహించి
డాంబిక వ్యావర్తకంబు నేది
షణ్మతారూఢ పరతత్వసారమూని
విశ్రుతాద్వైతమతమె భావింతు వార
భళిర విశ్రుత శేముషీ భ్రాజినుగుణ
రాజిసింగము నేని శ్రీరామయాజి 9.

సీ. పంచాక్షరీమంత్ర పంచాయుధములూని
పంచముద్రలు పట్టుపం చెగట్టి
పంచతన్మాత్రలన్ పాంచజన్యముబట్టి
పాంచభౌతికచక్ర మెంచితిట్టి
పంచపంచస్వన పటుకిరీటము దాల్చి
పంచవాయులతార్క్ష్యు వాహనముగ
పంచచిదావస్థ లెంచి సజ్జగ జేసి
పంచకర్తలగద్దె పైవసించి

పంచవింశతితత్వ ప్రపంచ రాజ్య
మేలువిష్ణుడవీ నందు రెల్లబుధులు
భళిర విశ్రుత శేముషీ భ్రాజినుగుణ
రాజిసింగము నేని శ్రీరామయాజి 10.

సీ. నీసత్యవాగ్ఘాటి నీగభీరతయును
నీశౌర్యగరిమంబు నీశమంబు
నీదునౌదార్యంబు నీపటుత్వంబును
నీవైదికాచార నిపుణతయును
నీ జితేంద్రియునిష్ఠ నీపరాకాష్ఠయు
నిపదోపకృతియు నీతృథలబు

నీగౌరవోక్తులు నీదుమర్యాదయు
నీవైదికప్రజ్ఞ నీఘనంబు
నీప్రభావంబు నీదుపాండిత్యమహిమ
నీచమత్కారమవని వర్ణింపవశమె
భళిర విశ్రుతశేముషీ భ్రాజిసుగుణ
రాజిసింగము నేని శ్రీరామయాజి 11.

సీ. బ్రహ్మాహమస్మియన్ బరమరహస్యంబు
గుర్తెరింగిన గురుమూర్తివీవు
తత్వమసిత్వంత దసియన్న యర్థంబు
గుర్తెరింగిన సత్వమూర్తివీవు
అహమేవ బ్రహ్మ యందర్థ తాత్పర్యము
లుర్తెరింగిన పుణ్యమూర్తివీవు
అద్వయబ్రహ్మంబు సార్థకంబు నెరింగి
కీర్తిగాంచిన దివ్యమూర్తివీవు
మనుజరూపంబుతోనిట్టి మహిమగాంచి
లీలజెలువొందుచున్న నిర్లిప్తుడవుర
భళిర విశ్రుతశేముషీ భ్రాజిసుగుణ
రాజిసింగము నేని శ్రీరామయాజి 12.

సీ. నరునకు మూడు రుణంబులుండున
టన్న శ్రుతివచనములకు ప్రతిఫలముగ
దేవతాఋణంబు ద్విజసమారాధన
తృప్తిగావించిన ధీరనిధివి
వైశ్వదేవతనూజ వర్ధిష్ణుతలపిత్రా
ణవిముక్తిజేసిన నయవిదుడవు
పంచయజ్ఞపరత్వ సంచితయుక్తిచే
ఋషిఋణముక్తి గావించుఘనుడ
వాశ్రితుల కల్పవృక్షమై యమరునిన్ను

ప్రస్తుతింపగ వశమౌనె బ్రహ్మకైన
భళిరవిశ్రుతశేముషీ భ్రాజనుగుణ
రాజసింగము నేని శ్రీరామయాజి 13

సీ. స్వప్నంబునందైన చాటూక్తులందైన
యనృతంబు నెరుగని యార్యుడితడు
భావంబునందైన పరవనితాసక్తి
నెరుగని సద్బుధవరుడితండు
పరవిత్తహరులతో భాషింపనొల్లని
మహనీయ బుధశిఖామణియితండు
ప్రకటపరోపకార ప్రౌఢిజెన్నొందు
కీర్తిగాంచిన కృతకృత్యుడితడు
భవ్యుడితడని సకలసభాస్థలముల
గణుతిసేతురు వందిమాగధులునిన్ను ॥భళిర॥ 14.

సీ. కలిదోషజలధి పంకంబులింకింపంగ
ననతరించిన బడబాగ్నియొక్కొ
దుర్వాదలతికల దుంపదెంపగజాలు
నిసితమైనట్టి ఖనిత్రమొక్కొ
కార్పణ్యదౌర్భాగ్య కాననంబులు కాల్ప
వాటమైతగు దావవహ్నియొక్కొ
దుష్టభూధరముల ద్రుళ్ళడంపగజాలు
ధీయుక్తి మెరయునజ్రాయుధంబొ
యనుచుసభలందు బుధవరులభినుతింప
నలరుచుందువు వాగ్ధాటి నతిశయిల్లి ॥భళిర॥ 15.

సీ. ఎందరెందరుధన వృద్ధులుండిరిగాని
నీవలెనైదిరె విష్తగనిరె
ఎందరెందరుగుణ వృద్ధులుండిరిగాని
నీవలె ప్రాజ్ఞా[illegible]గడిరె

యెందరెందరుబల వృద్ధులుండిరిగాని
నీవలె సద్ధర్మనేతలైరె
యెందరెందరు కులవృద్ధులుండిరిగాని
నీవలె సన్మార్గనిపుణులైరె
యవని నారాయణాంశ సంభవుడనగుట
కివినిదర్శనమందు రియ్యాలనుబుధులు ॥భళిర॥ 16.

సీ. సమత పరోపకారమునకేగిద నీవు
దేశదేశంబులు దిరుగుటెల్ల
ధనమదాంధులగర్వ మణచుటకేగద
యెంచి బంధుల ధిక్కరించుటెల్ల
కూరిగాత్ములకు నీతికోరి దెల్పనెకదా
మానకవైరంబు బూనుటెల్ల
ధర్మమార్గంబు సంస్థాపించుటకెగదా
చెలగివిత్తంబు నార్జించుటెల్ల
నెరుకగల్గిన సుజ్ఞాని కెరుకగాక
నీచులకునెట్లు దెలియును నీదుగుట్టు ॥భళిర॥ 17.

సీ. జనసత్వములచేత సప్తసముద్రముల్
నూటిగా చెంగున దాటవచ్చు
నతిభయంకరమగు హాలాహాలంబైన
గుటుకు గుటుక్కున గ్రోలవచ్చు
కులపర్వతంబుల గోళికాయలు జేసి
నీళ్లైన గోటితో మీటవచ్చు
ధరణీశభంబులు తాళంబులుగ జేసి
యంచితంబుగను వాయించవచ్చు
గాని నీగుట్టు దెలియ నెవ్వానితరము
నీతపోబల మహిదినిక్కముగను ॥భళిర॥ 18.

సీ. శబ్దాదివిషయముల్ సమిధలుగా జేసి
చిద్వహ్నియందు వేల్చినఘనుడవు
మతిసోమిదమ్మ సమ్మతిసోమయాజిగా
యజ్ఞంబొనర్చిన ప్రాజ్ఞనిధివి
జాగ్రదాదికమును సాక్షిత్వమునుబూని
గృహమేధివై యున్న కీర్తినిధివి
యతిపరివ్రాజకాద్య మగతరు క్రియ
శోభిల్లుచున్నట్టి సుగుణఖనివి
యిట్టినీవొనరించిన కృత్యమెల్ల
కోరిలోకోపకారంబు కొరకుగాదె ॥భళిర॥ 19.

సీ. నిన్ను దూషించిన నీచమానవులెల్ల
పనికిరాని ద్విపాదపశువులనుచు
నిన్నపహ్యాంచిన నీరసాత్ములకెల్ల
తృభతుణంబ ప్రాప్తించెననుచు
నిన్ను దుర్భాని తిట్టుచున్న మూఢాత్ములు
నిందలొందుచునున్న పందలనుచు
నిన్ను మార్కొన్న పాండిత్యహీనులు నెల్ల
కూరిర నిరక్షరకుక్షులనుచు
వేరెచెప్పంగవలెనె పృధ్వీస్థలమున
కంకణముదెల్ప నద్దంబుగావలయునె ॥భళిర॥ 20.

సీ. కోదండ రామయ్య కూర్మిపుత్రకుడవై
యక్కలక్ష్మికి భర్తవై చెలంగి
రంగనాయకు లలరంగ కుమారుడై
యాత్మభక్తిదనర్చియులరునీకు
భుజకీర్తులై యుండి బుద్ధిమంతులునాజ్ఞ
బద్ధులైసోదరుల్ భక్తిగొలువ

శ్రీరామపట్టాభిషేకంబు వైశ్వదే
వంబొనరించిన భాగ్యనిధివి
తల్లిరామానుజమ్మ తద్దయున్బ్రోవ
ప్రబలి ప్రబలుచునున్నావు ప్రబలగలవు ॥భళిర॥ 21.

సీ. ఋతుకాలములయందె రతిసల్ప వ్రతమూని
దీక్షసల్పిన జితేంద్రియుడవీవ
ఇరుప్రొద్దు గుడుచుచు నెడనెడగుడువక
యున్న శాస్త్రోక్త సదోపవాసి
వారులకు హానిలేకుండగ బల్కెడి
సత్యవాక్యప్రతిష్ఠాపకుడవు
సాధు సజ్జనబంధుజనుల రక్షించుటః
కూహజెల్వొందు పరోపకృతివి
నిన్ను దెలియక యెవ్వరేమన్న నేమి
రవిపైని బూదిజల్లినట్లవునుగాదె ॥భళిర॥ 22.

సీ. నీళ్లుమోచెడువాడు రాళ్లుమల్చెడువాడు
నీ మహాత్వంబెట్టు లెరుగ నేర్చు
కన్నె నమ్మినవాడు దున్న నమ్మినవాడు
నీధర్మగుణమెట్టు లెరుగ నేర్చు
నూటినేరనివాడు కూటిపేదగువాడు
నీరహస్యంబెట్టు లెరుగ నేర్చు
సూత్రమెరుగనివాడు గోత్రమెరుగనివాడు
నీయోగ్యగుణమెట్టు లెరుగ నేర్చు
తాల్మిలోకాపకార తత్పరుడవగుచు
పాటుబడుచుంటివౌర నీపట్టుదలను ॥భళిర॥ 22.

సీ. వర్ణాశ్రమాచార వర్ధిష్ణుతకుగాని
సంసారసుఖవిలాసముకుగాదు

ప్రజలకానందంబు బ్రాపించుటకుగాని
స్వాత్మలాభైక తత్పరతగాదు
పుడమిసత్కార్యముల్నడిపించుటకుగాని
తనమేలుకోరిన పనికిగాదు
కులస్థానప్రతిష్ఠలు నిల్పుటకుగాని
యాత్మలాభస్ఫూర్తి నలరికాగాదు
నీమనోదార్ఢ్యమెరుగని నీచనరులు
నెంతదూషించుచున్న నీకేమికొదువ ॥భళిర॥24.

సీ. బృందారకాధీశ మందారబిసకుంద
కుందాదినిధుల కెక్కుడుగనెగడి
హారహీరపటీర తారకాధిపబల
నీరదశారద నియతిదెగడి
కాశడిండీర వికాసవన్మల్లికా
నీహారకలశ వార్నిధులదెగడి
నందికేశ్వరసుధా నందసుందరమంద
హాసహంసంబుల వాసినినగి
నీలసత్కీర్తి చంద్రికల్నెగడుచుండు
సాధుసజ్జనవినుత రాజద్గభీర ॥భళిర॥ 25.

సీ. ఐహికసుఖములందాసక్తి గలవాడు
స్నాన సంధ్యాదులమానుకొనడె
ఆలుబిడ్డల సౌఖ్యమాత్మగోరెడువాడు
వైదికనిష్ఠలు వదలుకొనడె
కోటలు మాడువుల్గోరినమనుజుండు
స్వప్నమందైన యజ్ఞంబులనునె
నధికారవృత్తికై యరయుచుండునరుండు
నాంగ్లేయవిద్యయే యనకయున్నె
కణగినీవలె పరమార్థకాంక్షియగుచు

పరులకుపకృతు లొనరింపఁ బాటుబడునె ॥భళిర॥ 26

సీ. ఒకచోన గౌరవమొందుచువిసువక
యొకచోట గౌరవాధికతమెలగు
నొకచోటశాకంబు లోగిరింబుగమెక్కు-
నొకచోట శాల్యోదన నోత్సుకుడగు
నొకచోటబొంతనే యొప్పుగాధరియించు
నొకచోదు కూలవస్త్రికలనూను
నొకచోటరాలపై నోలికతోబండు
నొకచోట హంసతూలికశయించు
నట్టివాడె మనస్వికార్యార్థియనుచు
పట్టుదలనెరవేర్చిన దిట్టవీవు ॥భళిర॥ 27.

సీ. ఇటుజేసి తేజ తేరెక్కు జోదుదయించు
కొండపైమృగరాజు దండుగెల్చి
ఇటుపాపరేడు భుజించువిందుజనించు
కొండపైతరువుల గుంపునెంచి
ఇటునీటి మెకిమీని యెలమియాటలగిము
కొండపై పువ్వుల చెండుజిమ్మి
ఇటుశాంకరికిపుట్టినింటిచల్లదనంపు
కొండచమరివాలపండనెంచి
యందువిందును నీకీర్తి యల్లుకొనియె
నిష్టకామ్యాజయోల్లాసి వింతనిజము ॥భళిర॥ 28.

సీ. ఎన్నెన్నివిఘ్నంబు లేతెంచినసనన్ని
గోటమీటినయట్టి గుణసముద్ర
ఎందరెందర్లు విరోధించినప్పటికైన
నిర్లక్ష్యమైనట్టి నీతినిపుణ
ఎందరెందర్లు వక్రించి విఘ్నంసినగాని
పట్టుదలపట్టి భాగ్యశాలి

ఎందరికార్యంబు నిపుడువద్దన్నను
తప్పకుండయొనర్చు ధన్యచరిత
పట్టుదలగల్గినట్టి సాఫల్యసిద్ధి
నీకెచెల్లును సద్ధర్మనీతివిభవ ॥భళిర॥ 29.

సీ. ధరణినుద్యోగినః పురుషసింహాపైతి
లక్ష్మీయన్వాక్యంబు లక్ష్యముంచి
యత్నేకృతేనసిద్ధ్యతి కోత్రదోషోయ
దియటన్న వాక్యంబు ధిక్కరించి
దేశాటనంబు సుధీజనసేవనం
బతిసుకృతంబుగదా యటంచు
తనజాతివారి విద్యాభివృద్ధికిపాఠ
శాలలు స్థాపించు ఖ్యాతిమెరసి
యలంజేతువుబహు పురుషార్థసిద్ధి
సాధువర్యులకిదిగదా సహజగుణము ॥భళిర॥ 30.

సీ. కులశైలమందరకుధరాగ్రములు
నీధైర్యమునకు వర్ణింపమోపు
సరసంబుగా సప్తసాగరంబులుగూడ
నీగభీరతకు వర్ణించుచుండు
కల్పవృక్షంబును కామధేన్వాదులు
నీదానమహిమ వర్ణించుచుండు
వాగీశగీష్పతి ఫణిసార్వభౌములు
నీవచోధాటి వర్ణించుచుంద్రు
సకల సద్గుణవనధి విశాంతనిధివి
సన్నుతింపగ నెవరికి శక్యమగును ॥భళిర॥ 31.

సీ. కులమువారలకు విద్యలునేర్పుటకుగదా
పాఠశాలలకీయి పాటుపడుట

దోషాత్ములనుచును దూషించుటనగదా
యజ్ఞోపవీతంబు నరుతనిడుట
పంతంబు నెరవేర్ప ప్రతినబూనియెకదా
శ్రీరామయజ్ఞంబు జేసికొనుట
లోకోపకారార్థమేకదా సత్కృత
బహుపురుషార్థమై భవముగనుట
కూ్రరజనముల కెప్పుడు గుండెదిగులు
నీవుచేసెడి సత్కార్య నిపుణహావము ॥భళిర॥ 32.

సీ. నాల్గుమోములు లేని నలినసంభవుడని
రెండుజిహ్వలులేని కుండలీంద్రు
డపుడిచ్చి మరలతీయనిచంద్రుడితడని
పరిపాటిదప్పని వ్యాసుడితడు
పాక్షికత్వము లేని వారిజాక్షుడితండు
సన్యాసమూనని శంకరుండు
పవనాత్మజుడుగాని వడముడి యీతండు
విండ్లమ్ములూనని విజయుడితడు
ననుచుసభలందు బొగడుదు రనుదినంబు
వంశదీపకనిను గుణాఢ్యుడై భవమున ॥భళిర॥ 33.

సీ. నీకీర్తిబోలబూనిన పంకజము వేయి
దళములై నీటిపైచులక నయ్యె
నీకీర్తి నెనయబూనిన వేల్పుగిడ్డి చెం
గలిగడ్డి దానోటగరచుచుండె
నీకీర్తి నుద్దిబూనినయట్టి చౌదంతి
నెల్లనై బయలులో వెలయుచుండె
నీకీర్తితో ప్రబలి నెనసిన ఫణిరాజు
కుబుసంబు వదలించుకొనుచునుండె

సీతపస్సిద్ధినెందు వర్ణింపవశమె
ఘనతమీరిన సనకాదిమునులకైన ॥భళిర॥ 34.

సీ. షణ్ముఖిఖేచరీ శాంభవీ మొదలైన
పంచముద్రల సొంపునరుసనెంచి
యందు ప్రాణాయామ మానందముగ్రహించి
యజపగాయత్రితో నంచలెంచి
పంచవింశతితత్వ సంచితంబునుదాటి
తారకబ్రహ్మతత్వమ్మెరింగి
సాంఖ్యామనస్క సంస్కారసంశుద్ధితో
బ్రహ్మాహమస్మియ న్భావమూని
రాజయోగంబు మర్మంబు రహినెరింగి
నట్టిసర్వజ్ఞ దివ్యమహాత్ముడవుర ॥భళిర॥ 35.

సీ. ముందుముందుగ డెందమెందు జెందగనీక
పొందుగ నిల్పియస్పందవృత్తి
నొందియుందుకళావినందిత సారస
బృందంబులెనసి ఘనందుమీర
కుండలిపైల సన్మండపంబున మేడ
నుండి యానందించుచుండువాని
దండసుఖంబుండు పుండరీకాక్షుని
నిండుకొల్వున వేడ్క నిండియున్న
భూరియోగీంద్ర చంద్రుడవారసజ్ఞ
వర్ణనీయతగనుచక్రవర్తివీవు ॥భళిర॥ 36.

సీ. రంగదుత్తుంగ షడ్లింగసంగతసర్వ
మంగళాధీశ సర్వాంగపూజ
సాంగంబుగా జేసి భృంగీశ్వరోత్సాహ
సంగీతనాద ప్రసంగయుక్తి
నింగిపైప్రాకె లవంగలుంగలతాకు

దుంగమంగళసౌధ రంగమందు
బంగరుబొమ్మయో నంగనామణితోన
నంగరంగత్ర్పసంగైక నతత
మింగితజ్ఞాన శృంగారసంగివగుచు
రంగుగ జెలంగుచుందువు ప్రాభవమున ॥భళిర॥

సీ. సాధనవర్గంబు సాధించి సాధూక్తి
బోధావిలాసచిన్మోధ జెంది
క్రోధాదికము గెల్చి గాధలువర్జించి
వ్యాధులదోలి శ్రీనాధుడైన
రాధానుధామధు రాధరాధరునిన
మాధిలోగని సౌఖ్యబోధబొంది
మాధవశ్రద్ధార్ధ మహనీయ ధనధాన్య
గౌరవారాధిత కార్యుడగుచు
రాజ్యమేలుచునున్న విభ్రాజమాన
మాన్యచారిత్రనీతో సమానులెవరు ॥భళిర॥ 38.

సీ. ఇంటిముంగిటికల్ప వృక్షరాజంబగు
దొడ్డిబెట్టిన వేల్పుగిడ్డియగును
నాకటికొదవిన యలపాయసాన్నంబు
తంగేటిచెట్టున దగినజున్ను
అర్ధికిముంగొంగు నందున్నపుత్తడి
చేరువనున్న బంగారుకొండ
కోరికదీర్చెడి సారచింతామణి
సన్నుతిగల్గిన పెన్నిధాన
కలిమివాత్సల్య కరుణాది లలితమధుర
వినయభరణంబు భవదీయవితరణంబు ॥భళిర॥ 39.

సీ. స్నానసంధ్యాద్యనుష్ఠాన కృత్యంబులు
నర్హకాలమునందె యాచరించి

వితత విస్తృతమయి విమలమైవిలసిల్లు
స్వచ్ఛవివిక్త దేశంబునందు
భూశుద్ధియొనరించి భూతశుద్ధియొనర్చి
వరుసబాహ్యాంతరయాను పరతనెరపి
పూరక రేచకంబులు కుంభకంబును
మంత్ర మంత్రార్థమర్మము లెరింగి
షడ్విధసమాధులాత్మ నిశ్చలతబూని
సుకృతివగు బ్రహ్మవిద్వ రిష్ఠుడవునీవు ॥భళిర॥ 40.

సీ. తారక సాంఖ్యముల్ తగునమనస్కంబు
ధర్మమర్మమెరుంగు ధార్మికుడవు
మునుమున్న వైరాగ్య బోధోపరతులను
పాలసంద్రమునీదు భవ్యనిధివి
సాత్వికత్వమున ప్రస్థానత్రయంబును
గురుకృపగాంచిన కోవిదుడవు
సోహంమమేతి బ్రహ్మోపాసనంబున
సర్వంబెరింగిన శాంతనిధివి
ఐహికాముష్మిక సుఖోన్నతైకరసిక
విలసదభినవ విద్యావివేకనిధివి ॥భళిర॥ 41.

సీ. మేరుశైలముక్రిందు మీదుగాసిల్చిన
నేడువారానులు నింకియున్న
సూర్యచంద్రులు గతుల్ సూటిగాదప్పిన
సలిలంబునగ్నితో సాటిగన్న
ఆకసంబును ఖండమైవిలసిల్లిన
వహ్నియు సీతలత్వంబుగనిన
భూమిరజోరూపమునను వర్తిల్లిన
భువనంబులెల్లను బూదియైన
స్వప్నమున నవ్వులాటకై పలికినట్టి

పలుకు వేదాక్షరంబని పలుకవచ్చు ॥భళిర॥ 42.

సీ. అడుగులుకొల్చెడి యబ్బవీంద్రునికంటె
దీనత్వమొందు రాధేయుకంటె
నిచ్చివెల్వలబోవు నెలమి మేఘముకంటె
తృణముమేసెడు కామధేనుకంటె
వడిమ్రోగుచున్నట్టి పాలసంద్రముకంటె
కాసెడికల్పవృక్షంబుకంటె
ధటమునసిడు శిబిధరణీధవునికంటె
నున్న నౌతలపురా మిన్నకంటె
నతివినయ ధర్మకుశలత నమగియున్న
నీదువితరణ మహిమంబు నెగడుచుండు ॥భళిర॥ 43.

సీ. రజకపుత్రకుడు నారదుడు తపంబుచే
బ్రాహ్మణుడైన ధర్మంబువినరో
జాలారిసుతుడు వ్యాసమహర్షి తపముచే
బ్రాహ్మణుడైన ధర్మంబువినరో
సానికొడుకగువసిష్ఠ మహర్షితపముచే
బ్రాహ్మణుడైన ధర్మంబువినరో
ఖరతనూభవుడగు గర్గుండుతపముచే
బ్రాహ్మణుడైన ధర్మంబువినరో
తపముచేగాదె బ్రాహ్మణత్వంబు గనుట
ననుచు బ్రహ్మత్వమొందితి వవనియందు ॥భళిర॥ 44.

సీ. బ్రహ్మత్వమునకు వర్ణముకారణముగాదు
సత్యధర్మవ్రతాచరణగాని
విప్రత్వమునకు దేహప్రవీణతగాదు
స్వాత్మైకనిష్ఠచే నలరుగాని
భూసురత్వమునకు పైనమర్థతగాదు
శమదమాదులచేత నమరుగాని

పుడమి వేల్పుగుటకు వెడవెడయుక్తులా
పండితార్థ మెరుంగవలెనుగాని
వేషభాషలచేత నావిప్ర్వుడగున
టంచుమను సూత్రిముధరించు ననఘుడౌర ॥భళిర॥

సీ. వీరికీయజ్ఞోపవీత మేలనుచుకా
ర్పణ్యంబుబూను నిర్భాగ్యజనుల
వీరికి వేదముల్వినగూడదనుచువా
దించెడిమూర్ఖపుదృప్తజనుల
వీరికీసత్కర్మ వృత్తమనర్హమన్
కొంటునిరక్షర కుక్షిజనుల
వీరికీయజ్ఞార్థవిత్తముల్ స్వార్థమ
న్వత్తసమస్వతమత్తజనుల
లసదుపన్యాస పూర్వకోల్లసనమృదుల
విశదవాగ్ధాటిచే గెల్చివెలసితౌర ॥భళిర॥ 46.

సీ. స్త్రీ శూద్రులకు విద్య చెప్పకూడదటంచు
కోరివాదింతురు కొంతమంది
చదువునేర్చినవారు స్వాధీనులౌదురు కే
కూడదు చదువంచు కొంతమంది
చదివినచో వేద శాస్త్రింబు లేటికి
గుర్తెరుంగరెయంచు కొంతమంది
శూద్రులకా వేద చోదితకర్మలు
వింతనీతులటంచు కొంతమంది
యిట్టివాదంబులొకమూల గట్టిపెట్టి
సభనుపన్యాసమిచ్చు వాక్చతురుడవుర ॥భళిర॥ 47.

సీ. నీవొనర్చిన వైశ్వదేవంబుగన్గొని
యటునిటు గుసగుసలాడువారు
నీస్నానసంధ్యాది నిష్ఠలుగన్గొని

భావించివెవ్వేల బోవువారు
శ్రీరామపట్టాభిషేకంబుగన్గొని
యహహా సేబాసని యలరువారు
నన్నదాన మహోత్సవాదులుగన్గొని
మేలుభళీయంచు మెచ్చువారు
నైరివైరులుమిత్రులు నద్భుతముగ
నవని వెయినోళ్ల నినుగొనియాడిగహాహా ॥భళిర॥ 48.

సీ. మునుపు నిన్వెక్కిరించిన వారలేగదా
యిపుడు నీకు నమస్కరించువారు
మునుపునిన్ హాస్యమాడిన వారలేగద
యిప్పుడునిన్ సత్కరించువారు
మునుపునిన్జూచి నవ్విన వారలేగద
యిప్పుడు నిన్ను భూషించువారు
మునుపునిన్ గోపగించినవారలేగద
ఇప్పుడు నిన్ బ్రస్తుతించువారు
దైవఘటనంబొ నీదు సద్భావమహిమొ
యేమిచిత్రంబొ యీవింత యెవరికెరుక ॥భళిర॥ 49.

సీ. ఎవ్వడుజనకాజ్ఞనే శిరంబునబూని
యడవులదిరిగి పెక్కిడుమలోర్చె
నెవ్వడు మునులకు నికభీతిలేదని
యభయహస్తంబిచ్చె నద్భుతముగ
నెవ్వనిభటుడు లంకేశుగర్వమడంచె
వాలంబె పీఠంబువలె నమర్చి
యెవ్వడుకపులచే నెల్లరుమెచ్చంగ
వారిధిగట్టించె వైభవమున
నతనినామంబు నీకిడినందుకిట్టి
యద్భుతము నీతపఃఫలమంద్రు బుధులు ॥భళిర॥ 50.

సీ. తరుగనియన్నంబు తరుగని పప్పును
తరుగని పచ్చళ్ళు తరుగనట్టి
కూరలాజ్యంబులు కోరినపెరుగును
తరుగనట్లుగను సంతర్పణంబు
వరుసనష్టాదశవర్ణంబునకు జేసి
తృప్తిగావించిన ధీరమతివి
బర్హిర్ముఖులు హవిర్భాగంబులంది
రందుకుతత్క్షణంబున తోలకరించె
నదిమహానంద మొనరించె నఖిలజనుల
కనఘభవదీయ దీక్ష సేమనగవచ్చు ॥భళిర॥ 51.
సీ. కర్మశబ్దభవంబు క్రమశబ్దభవంబు
కమ్మయటంచు వ్యాకరణ మొప్పు
కర్మవేదోక్తమహా కర్మకు బేరగు
క్రమంబుమ్మృదువయి గణుతిగాంచు
నటుగాన శ్రుతిచోది తాచారపద్ధతి
నశ్రద్ధచేత బాహ్మణులకొనగి
యిష్టమైనపుడు మాకిమ్మనిరప్పుడు
శిష్టధర్మనిరూఢి జేయవచ్చు
వైదికాచారములు కమ్మవారటంచు
ననియుపన్యాసమియ్యవే యార్యసభల ॥భళిర॥ 52.
సీ. అవసరమున్న నయ్యాచారమిమ్మంచు
వైదికద్విజుల కీవచ్చుదొల్లి
యదియిప్పుడవసరమైన గైకొనవచ్చు
ప్రీతితో నంగీకరించవచ్చు
యజ్ఞసూత్రంబు పేరగును జంధ్యంబు జ
న్నిదమ్మంచు తెలుగున నెగడుచుండు
తన్నామధేయ గోత్రనిదర్శకమ్మగు

సద్విజులనుటకు సందియంబె
యిదియెరింగిన వారలిట్లెగణింతు
రనియుపన్యాసమిచ్చితి వార్యసభల ॥భళిర॥ 53.

పాండవులేవురు బ్రతికియుండగలక్క-
యింటగతించి రంచెంచియాంబి
కేయుండువిదురుచే చేయించెవారికి
పరలోకకృత్యంబు వైదికముగ
వాలికిసుగ్రీవుడేలీల నొనరించె
నిలవిభీషణుడన్న కెటుల జేసె
భారతరామకథా రహస్యంబుల
నెరిగిన వారలిట్లెందుకందు
రనియుపన్యాసములు దెల్పియఖిలసభల
దనరనాటితి నిజయ స్తంభమహాహా ॥భళిర॥ 54.

సీ. మనకెందు కీలుపంటి ఘనకార్యములుమాను
కాదుకూడదటన్న కమ్మవారు
నిదురించుసర్పంబు సదలించిలేపుట
గాదెయుట్టివిడుచున్న కమ్మవారు
వదలుచున్నది తొల్లి పిదపదిగో మెడ
గిట్టుకో నేలను కమ్మవారు
వైశ్వదేవము సేయు వలదనకూడను
గిది మేలుమేలనుకమ్మవారు
పలుదెసంగుల బలికెదు పలుకులెల్ల
చెవినిడక దీక్షనడిపిన సిద్ధుడపుర ॥భళిర॥ 55

సీ. వలదన్నవారెల్ల బ్రతిమాలుకొనుచు
సంభావన లొసగిన భవ్యులైరి
భోజనంబులు చేసి పూర్ణాహుతినిదక్షి
ణలపూజ జేసి యత్యలఘులైరి

భూరి దక్షిణల తాంబూలంబు లర్పించి
తృప్తిగావించుచు ధీరులైరి
యవబృథస్నానంబు నందుగృతజ్ఞత
జంపతల్గూడి సుస్నాతులయిరి
శుద్ధతనులు మనోభీష్టసిద్ధులైరి
యనఘుభవదీయ పుణ్యమేమనగవచ్చు ॥భళిర॥ 56.

సీ. మద్రాసుప్రెసిడెన్సి మేదినిగుంటూరు
జిల్లాను నొంగోలు చెంతనున్న
కొప్పోలుగ్రామాన కోటగిరిస్మర్తువు
నందు జ్యేష్ఠంబునయందు శుక్ల
దశమినానంద వత్సరములో వైశ్వదే
వంబుగావించిన పండితుడవు
ఈవిధి నెవరైన గావించి రేకొల్లి
యమరావతీపట్టణాఢ్యుబోలి
వైశ్వదేవంబొనర్చిన ఫలముగొనుచు
మూడుఋణములు తీర్చిన పుణ్యనిధివి ॥భళిర॥ 57.

సీ. ఒకచోట వేదశాస్త్రకథా వినోదంబు
లొకచోట సద్వాక్య నికరములును
నొకచోటగీతరసిక చతురతలును
నొకచోటమంజువాంశిక వినోద
మొకచోటమార్దంగిక కృతభూరిధ్వను
లొకచోట రామభక్త్యుత్సవంబు
లొకచోట పూర్వరాజోత్సాహ కృత్యంబు
లొకచోట విబుధపఙ్కినివిందు
లొక్కటెమొగి వెయ్యినేత్రంబు లున్నయట్లు
హోమదీక్షవెలంగుచు నుంటివౌర ॥భళిర॥ 58.

సీ. బంధుకోటినదల్చి పనులుజెప్పెడినేర్పు నెలమితో జెప్పిచేయించు నేర్పు। విబుధోత్తములతోడ విన్నవించెడినేర్పు వేదార్థజాతంబు వినెడినేర్పు। ధర్మశాస్త్రార్థముల్ తగ నెరింగెడినేర్పు తెలియునట్లు గను బోధించునేర్పు। నీకె చెల్లునటంచు వర్ణింతురిబుధులు। నిలను పాధ్యాయుడ వనంగ మెలగు దవుర ॥భళిర॥ 59.

సీ. కొంపల్లెలలో వరికూడుగల్గిననాడు బరమాన్న భక్ష్యముల్దొరికిన ట్లు। కొంపల్లెలోనుంచి పప్పుగల్గిననాడు పంచభక్ష్యములు భు జించినట్లు। కొంపల్లెలో నొక్క కూరలభించుట షడ్రసాపూప భోజనములట్లు। కొంపల్లెలోపల కూర్చుండుటకుచోటు దొరికిన మేడలుదొరికినట్లు। లిట్టికొంపల్లెలు నందుసమృద్ధినన్న। దానమొ నరించెననుట నీతపముమహిమ ॥భళిర॥ 60.

సీ. నీసహోదరులయి భాసిల్లు పెద చిన్న కృష్ణమూర్తులు భుజకీర్తు లట్ల। బంధుమిత్రిని వీరగంధము శేషయ్య యుప్పుటూరొక్కట య్య యొప్పినట్లు। ధరశ్రీకొల న్వరదారెడ్డి మొదలయిన వారలం గద ముఖ్యనీరులట్లు। బెజవాడహనుమంతు నిజసహాయము గల్గ పంతమునకు హనుమంతునట్లు। యిన్నిగలిగిన జన్నము కేమికొ దువ। యలరెజన్నంబు రాముని యోగమట్లు ॥భళిర॥ 61.

సీ. నిన్ను దైవముబ్రోచు నిక్కమన్నందుకు ఘనత నీ జేయుయోగం బెసాక్షి। వీరులు నీకు విధేయులన్నందుకు న్యాయమౌ నన్నదా నంబెసాక్షి। దేవతుల్మెచ్చిరి దీనికన్నందుకు కృషి కనుకూలమౌ వృష్టిసాక్షి। సర్వదిగ్విజయంబు జరిగెనన్నందుకు ప్రకటితములగు కానుకలెసాక్షి। యార్యవినుతికి నీహృదయంబెసాక్షి। యిదినిజం బని యనుట కియ్యెలమెసాక్షి ॥భళిర॥ 62.

సీ. ఆర్యసన్నుతమైన యలబ్రహ్మవిద్యయే నీధనంబౌగదా నిక్కము గను। సర్వదిగ్విజయైక సత్కీర్తి కన్యయే నీదు కూతురుగదా ని క్కముగను। పుత్రపౌత్రసమృద్ధి గోత్రతుష్టైనఘనుండు నీసుతుడే గదా నిక్కముగను। శాంతదయాదిక సద్గుణమణిగణ నీతల్లియే

గదా నిక్కముగను। నవ్య వేంకట లక్ష్మీసనాథనిన్ను। నిందునం
దును బొగడ లేవందిగణము ॥భళిర॥ 63.

సీ. అఖిలాండ కోటిబ్రహ్మాండ రాసులనెల్ల నొకరోమకూపమందుంచె
నెవడు। నతనికితాను శయ్యగనున్న జలధిపై నొకమూల నొవ్వ
గానుంచె నెవడు। నతని నొకప్పుడు నమ్ములపొది జేసి పంచాక్షరము
లందు బందు నెవడు। నతడు తావక మానసాకృతి సద్భక్త తతికి
కోర్కెలొసంగితను వుచుండు। నొరనిన్నెట్లు జేతు కై వారమికను।
కమ్మకులమెల్ల నీచేత ఖ్యాతిగాంచె ॥భళిర॥ 64.

శా. వాణీనాథ నిదాన మానసఘృణీవందారు మందారసన్మాణి
క్యోజ్జ్వలమంజులద్యుమణి సామాత్రైక చింతామణీ
మానీంద్రస్తుతధోరణీ సదమలాత్మా నాత్మవిద్వద్గణశ్రేణీ
సింగము నేని సత్కులమణీ శ్రీరామయాజ్యగ్రణీ 65.

శా. రారాజుల్ భువి నల్లషోడశమహారాజుల్ భుజాశక్తి చే
మీరన్యజ్ఞము లెన్ని యోజరిపిరా మెప్పేలనీలాగు విద్యారూ
ఢిన్ ఘనయాగముల్ జరిపి శేధన్యాత్మవిజ్ఞానను స్మేరా। సింగము నేని

శా. సారాచారమునీదు సొమ్ముమృదుసంచారం
బునీవిగంభీరం బెన్న భవద్వచోని యతిప్రౌ
ఢీణ్యంబునీవిద్య నీకారుణ్యంబ మృతాబ్ధియం
దురు బుధులైవారము లాపును స్మేరాసింగము నేని 66.

శా. ఏయుక్తిన్నిను గెల్వనెంచు బుధుడం దేయుక్తి
మెప్పించునో యాయుక్తిన్మది నెంచి గెల్చెదవు విద్యా
ప్రౌఢిమణ సద్యశశ్రేయోదాయకమైన వాక్కులను
వర్ధిష్ణుత్వమున్ బూనిలక్ష్మీయుక్సింగము నేని 67.

శా. ప్రాలేయాచల ధీరధీరచిత విద్యాసారసార
వ్రతాలోలత్రౌఢవిశాల శాలదమణీ
లోకైక లోకైక నిత్యాలంకార యశోధురం
ధరధరాసారైకసోల్లాసనసం శీలాసింగము నేని 68.

శా. మందార ద్రుమకుంద శారదసుధా మర్త్యాపగాభాస్వర్ధునీ
కందానందమరాళ పారదశరత్కంజాత నీహార
చిన్నందీశాద్రిభిదేభశంకరుల ప్రజ్ఞన్గెల్చునీకీ
ర్తి సద్బృందా సింగమునేని 69.

తే. గీ. కర్మమర్మమెఱింగిన ధర్మనిధులు
కర్మమోక్షమునకు త్రోవగాదనంగ
కర్మకైజాతిభేదంబు కానలయును
సోమరులపల్కులన వె శ్రీరామయాజి

క. ఈలీల వేదశాస్త్రము। లోలిన్ గాలించిసార మూరించిననిన్ 70.
బోలుదురెవ్వరు సద్వి। ద్యాలోలుడవౌర రామయాజివరేణ్యా.

క. అమరావతీశుడును శ్రీ। కమలానాథుడునుకీర్తిగని రేనినుబో
లినుహామహిమాఢ్యుడవీ। వమలిన సత్పుణ్య రామయాజివరేణ్యా

క. ఇహపరములుసాధించిన। మహిమన్నులవర్ధనతను మనుచుంటివినీ
పహరానిపాయిదైవం। బహహా సత్పుణ్య రామయాజివరేణ్యా 71.

క. గిరులెల్ల రజితగిరులై। పరిపూర్ణపయోధులెల్ల పాలకడలులై
బరగుభవత్కీర్తిని। శ్రీకరపుణ్యా రామయాజికారుణ్యనిధీ 72.

క. కమ్మకులముద్ధరించగ। నిమ్మహిననరరూపమొందు నీశ్వరుడనుచున్
సమ్మతి బొగడుదురుబుధుల్। సుమ్మీశ్రీరామయాజిసుగుణవిరాజీ

క. నీరీతియాగనిరతిన్। పేరుడున్నై సోమయాజి పేరొందినవారేరీ ధా
రుణి సత్యసుధీరుచి శ్రీరామయాజి ధీరవరేణ్యా 73.

క. నీవుధనధాన్యతతుల తపోవిభవంబు లనుపుత్రపుత్ర సమృద్ధిన్
శ్రీవర్ధిల్లుచునుండుము। శ్రీవర్ణితరామయాజి శ్రీగుణరాజీ 74.

క. ప్రతిసంవత్సరమునన్। వతులితయజ్ఞములొనర్తు వనిగాదె
దయామతులై దివిజులొసంగుదురతులార్థములును రామయాజీనీకున్

సీ. తల్లిదండ్రులుగదా తనయులకనిపెంచు దిక్కనుకొనవచ్చు నిక్క
ముగను। నొకఋషి మిథునంబునకుసుత త్రితయంబు నందు మ

థ్యముని మధ్యముని జేసి। నరమేధమునకీరె నరనాధునకుతొల్లి
వాడు విశ్వామిత్రువలన బ్రదికె। నతడె సునస్సేఫుడను ఋషి
యాగదా దిక్కుదైవంబని తెలియువలయు। ననుచునిజము నెరింగి
నయనఘమతివి। నిజమునీతో సమానుడు నీవుగదగ ॥భళిర॥ 75.

సీ. కొడుకుతండ్రికి దిక్కగునటన్న బ్రహ్లాదుచారిత్ర ఘననిదర్శనము
గాదె। తండ్రి యాజ్ఞానువర్తనత మాని చరించి తుదకు శత్రుని
చేత ద్రుంగజేసె। పుత్రుండుతండ్రికి శత్రుప్రజాగోముఖ వ్యాఘ్రం
బుగాడె యాపట్లననుచు। నెవనికెవ్వారుగారు యిహపరంబులకుది
క్కగుతాన తనకుగానాత్మ నెంచి। నిజమెరింగి నటించెడినిపుణమ
తివి। నిక్కముగ తుల్యమనవచ్చు నీకునీవె ॥భళిర॥ 76.

సీ. ప్రాణనాధుడుదిక్కు భార్యకునంటిమా ప్రాణేశు లేవురు ద్రౌప
దికిని। కురురాజుసభలోన కొప్పువట్టీడ్వింప వారింపజాలిరే పౌరు
షమున। మానసంరక్షణ మాధవుడొనరించి సభను రక్షించిన
సరణివినమె। గావునతనకుదాగాక యెవ్వరుదిక్కు తత్వంబెరింగి
నధన్యునిధికి। ననుచు ధీరత్వమున సోమయాజివైతి। వఖిలధర్మస్వ
రూపుడననగ వలదె ॥భళిర॥ 77.

సీ. ఇలసోదరులు నెంచ్చోరులు దిక్కటంటిమా వాలి సుగ్రీవులవర్త
నములు। రావణకుంభకర్ణ విభీషణులమైత్రి తుదకు వారల దైన
దుర్వ్యసితి। యన్నలజంపించి యారాజ్యముల నేలు తమ్ములదుష్ప్ర
వర్తనలుమదికి। రామాయణము నిదర్శనముగా దోపదే కాబట్టి
యీశుండు గానిదిక్కు! యితరులెవ్వరు దిక్కు గారెంచిచూ
డు। మనచునిశ్చయమెరిగిన యలఘుమతివి ॥భళిర॥ 78.

సీ. తనకులపత్నియే తన మనంబౌగద తనజ్ఞానమేగద తనసుతుండు।
తనసోదరులుగద ధరజ్ఞానులందరు తనతండ్రియేగద తనగురుండు।
తనశాంతమేగద తనకామధేనువు ఘనతరానందంబు కల్పతరువు।
గరిమసుజ్ఞానులౌగద బంధువర్గంబువైరాగ్యమేగదా వాంఛితంబు।

సత్యకైవల్యనిష్ఠ యే నిత్యసుఖము। గానెంచిగినపరమ సుజ్ఞాననిధివి ॥భళిర॥ 79.

సీ. వ్రతనిష్ఠబూనిన వానిడాంబికుడంచు శాంతంబుగలవాని జడుడటంచు। నాచారవంతుని నతులమాయావంచు శూరత్వనిధి దయాశూన్యుడంచు। శ్రోత్రప్రియాలాపుజూచి జారుడటంచు వరమానిగనిపిచ్చి వాడటంచు। పండితవర్యుని వాచాట నిధియంచు కార్యసాధకుతంత్ర గాడటంచు। సాధునింద యొనర్చుర సాధు లట్టి ధూర్తులనుమీటిమెలగు సత్కీర్తినిధివి ॥భళిర॥ 80.

సీ. జన్మదములగోత్ర సత్పితృవర్గంబుక్షేమంబు దెల్పుము చిత్రగుప్త। వారివంశజుడిల వైశ్వదేవము జేయ వారుస్వర్గముకేగినారు శమన। వారిబాంధవపితృవర్గమే మనుచుండె జెప్పుమా గుసగుసల్ చిత్రగుప్త। వారివంశజులును వైశ్వదేవము సేయ నారదుసంపుయత్న ములుశమన। నియశోలక్ష్మి యిటువల్కు నీదునుహిమ। జగగుయ మచిత్రగుప్త సంవాదమనుచు ॥భళిర॥ 81.

సీ. వరరత్నభూషణాంబర ధారులై యిప్డుస్వర్గంబునకువచ్చు వారలెవరు। వారుకాపోలున వైశ్వదేవముసేయు నాతని పితృవర్గ మమరవర్య। నాతదాయింతలో నరకంబుదిగదొక్కి యిచటకేతెంచుట యెంతవింత। యదివైశ్వదేవమహాత్వంబు గాదె పరాకొంది రో సహసాక్షిమీర। లనుచు నారదుడిందుతో నసుమ్పదూక్తి నెల్లభువనము లభినుతియింతురి నిన్ను ॥భళిర॥ 82.

సీ. తనకు సింహాసనంబును వాహనంబు నూతనత నబ్బెనటంచు తమ్మిచూలి। తనకు నిల్లును సెజ్జయును వేడ్కను లభించె ననుచు నానందించె నచ్యుతుండు। తనకు విహారాద్రి ఘనతురంగంబును సమకూరెనని మెచ్చె శంకరుండు। తనకునాయుధమును ఘనసింధు సమ్మెబ్బె। నభినవంబుగనంచు నమరవిభుడు। నీయశంబె నుతింతురు పరతమాత్మ। గారముతోడ వందిమాగధులపగది ॥భళిర॥ 83.

సీ. వేదములశాస్త్రక సాంఖ్యమనస్క యోగములాటగీములై యమ।

గునీకు। సాధితవైరాగ్య బోధోపరతులసంగతులు వినోదసమ్మతు
లు నీకు।స్ఫుటతరకుంభక పూరక రేచకంబులు రాజవీధులై బో
ల్చునీకు।దృగ్వ్యాకస్పర్శల నెను దీక్షాత్రియంబును నుద్యానవనము
లైయొప్పునీకు। నతివిధేయత సింహాసనంబు నీకు। నీశ్వరారాధన
ముపుట్టినిల్లు నీకు॥ భళిర॥ 84.

సీ. మానసపూజచేమను భక్తవర్యున కిలబహిఃపూజల వెందుకోరకు।
మనను మూలంబని కనుగొనుఘనునకు బాహ్యదేవార్చనే పను
లకోగకు। మననుబ్రహ్మార్పణంబనుచున్న వానికి సగుణపూజనమే
మి జరుపుకోరకు। మననునిర్గుణమని మర్మంబెరింగిన నీజగద్వార్తన
లెందుకోరకు। నాస్తికమతస్థులకు బోధనటన కోరకు। నడిపి నడి
పించుటయె నీదు నైజమహిమ ॥భళిర॥ 85.

సీ. శ్రీరస్తు విజయోస్తు స్థిరతరైశ్వర్యాభి వృద్ధిరస్తు అభీష్టసిద్ధిరస్తు।
శుభమస్తు జయమస్తు శోభనమస్తు సంతోషమస్తు సురేంద్రతు
ల్యమస్తు। ఆయురారోగ్య సదానందమస్తు విద్యాలాభమస్తు బ్రి
హ్మాయురస్తు। సర్వదిగ్విజయోస్తు సౌఖ్యమస్తు సమస్తబంధుజనై
క సంభావనోస్తు। సకలసంపత్కారోస్తనిసద్బుధవరు। లనుదినంబు
ను దీవింతు రభిమతముగ ॥భళిర॥ 86.

సీ. అతులలాభస్థితి నఖిలగ్రహాక్రాంతి కుమారకుమారుడు బోధిచు
మీరాకుమారు। సతతపరాక్రమ జయసిద్ధులొనగియు మాకుమా
రుడుబోధిచు మీరాకుమారు। దీర్ఘాయురారోగ్య దీప్తులొసంగుచు
మాకుమారుడుబోధిచు మీరాకుమారు। బలయుక్తులొసగుచు పది
యరదమ్ముల రాకుమారుడుబోధిచు మీరాకుమారు। ననుచు దీవిం
తురి విబుధులు నవబృథంబు। స్నానమైనొనరుచుండిన సమయము
నను ॥భళిర॥ 87.

సీ. బుద్ధిమంతులువాజ్ఞ బద్ధులైసద్గుణ యుక్తులై తగియున్న సోదరు
లును। పతియాజ్ఞ కడుగుదప్పక యుపచారంబు దనిపెడి సత్కళ
త్రంబుమణియు। తల్లిదండ్రులయాజ్ఞ తలపైసిధరించి ప్రణతులైత

సుపుత్రరత్నములును॥ చెప్పినపనులెల్ల చేసిబల్మెప్పులు బడయ
జాలినయట్టి బంధువులును। దొరకుటకు నెంత జేసితో తొల్లితపము
గానిచో నేరికిట్టులు గలిగెనయ్య ॥భళిర॥ 65.

సీ. నీః ల్పినచోట్లు నిక్కముగ ప్రయాగ నైమిశారణ్యపుణ్య వన
ానుః నీయుద్యమంబులు నిక్కముగ బరోపకారంబులైన మా
ర్గంబులౌను। నీవాగ్విలాసముల్ నిక్కముగా వేద సారమ్ములమృ
త పుంజమ్ములగును। నీచరిత్రమ్ములు నిక్కముగా సన్మహర్షిచ
రిత్రంబులై చెలంగు। ననుచునుతియింత్రు సత్కవులనుదినంబు। నీ
తపఃపుణ్యఫలమిది నిక్కముగను ॥భళిర॥ 66.

సీ. నీకూర్మిగలమైత్రియేకదా కూరులకారుణ్య నిధులనుగానొనర్చె
నీకరుణారసమేకదా మూర్ఖులఘనవిబుధ వరులగా నొనర్చె। నీక
టాక్షోన్నతియె కదా మూఢుల కవిచక్రవర్తులగా నొనర్చె। నీ
కౌతూహలంబేకదా జడులనుగాంభీర్య వనధులగానొనర్చె। నిను
ము రసయోగమున నగు కనకమగుట। మహితమయ్యె భవన్మహా
మహిమాధరణి ॥భళిర॥ 67.

సీ. భిక్షార్థియెటకేగ వివరింపవేగారి బలియజ్ఞశాలకే పద్మగంధి।
లేడిపిల్లధరించు వాడెచ్చటనె గారి యాపంది నెరుగుదువా ల
తాంగి। ముసలియెద్దెక్కుచు నుసలువాడెచ్చట పసువులుగాచెడి
వాడెరుంగు। సంజపొద్దుల గొండ్లిసలుపువాడెచ్చట నదిజగన్మో
హినినడుగు తెలియు। ననుచులక్ష్మియు గిరిజయు నాడుచున్న।
హాస్యములు నిన్ను రక్షించు నహరహంబు ॥భళిర॥ 68.

సీ. యోగియో యఖిలవిరాగియో సువిలాసభోగియో యనుచు 97.
త్పుణ్యనిధులు। వీరుదో మహానియ శూరుడో నిగమసంచా
యనుచు ప్రజ్ఞాననిధులు। ఇంద్రుడో వాచాఫణీంద్రుడో. టులే
సాంద్రుడో యనుచుసుజ్ఞానఘనులు। మిత్రుడో పరమాని ఘన ని
సుగుణచారిత్రుడో యనుచు సూరిజనవరులు। పృథ వెరుంగనిమె
లు పంచరించునపుడు। నిన్నుగని నన్ను తింత్రురు నిఖిలజ సిక్కు గోచరం
నెంద

సీ. కంజాప్తుడీమేటి కాబోలు గాకున్న కమనీయపద్మహస్తములుగలవె
కంజారియీతండు కాబోలుగాకున్న పృథుదరస్మేరచంద్రికలుగల
వె। కంజాక్షుడీభోగి కాబోలుగాకున్న నిగ్రహానుగ్రహనియతిగల
దె। కంజగర్భుడితండు కాబోలు గాకున్న చతురోక్తివరశ్రీ సంక్రాం
తులుగలవె। యనిబొగడుచుందురఖిల సజ్జనులునిన్ను। తీర్థయాత్రి
ల మెలగెడిదేశములను ॥భళిర॥ 70.

సీ. చతురాస్యుమేల్కొల్పి చదువులిచ్చినవాడు దివిజుల దృష్టిగో
దించువాడు। భూదారరూపంబు పొలుపుగాంచినవాడు ప్రహ్లాద
వరదుడై బరగువాడు। వామనాకృతిభక్త వరులబ్రోచినవాడు భా
ర్గవరాముడై ప్రబలువాడు। శ్రీరామచంద్రుడై చెలగుచుండెడు
వాడు బలభద్రవిఖ్యాతి నలరువాడు। బౌద్ధకల్క్యవతార సంపద
ల వాడు। నోపికనుబూసి రక్షించుచుండునిన్ను ॥భళిర॥ 71.

సీ. సరసంబుగనుపల్ల జడలపైచుట్టాలు పక్కాలు బూబుల్తై ప్రజ్ఞమె
రయు। చందువానభము మహాల్చేలు శశిరవుల్ గాలి జాడ్నాలి
యై గరిమదనరు। నురగులు ఘోషక్కు బరగు హుష్షారుగా చో
పుదార్లై నురలేపుగుల్కు। వెన్నుండు నజుడును మన్నెగాండ్రయి
గొల్వ నెండికొండ నవాబు వేడ్కమీరం। నీదుకోరిక లొసగుచు
నియతిబ్రోచు। దసరుదుపువృద్ధి నాచంద్రతారకముగ ॥భళిర॥ 72

సీ. నీదయకెలమినీకై దగునీదయనీజయంబునకుద్ది నీదుజయము! నీ
దానమునకైన నీదానమౌగద నీశాంతికెనయగు నీదుశాంతి। నీ
బలంబు సమంబు నీబలంబౌగద। నీప్రజ్ఞకునుతుల నీదుప్రజ్ఞ। నీదీక్ష
కెనయగు నీదీక్షయేగద నీ నిజంబునకైన నీనిజంబు। నీదు కడిమి
కెనయగు నీదుకడిమి। నీసమానుండు నిలయందు నీవెగదర
సీ. బుఖ్ళిర॥ 73.

లును। పెంపింద మేలరాగణనాథ తమ్ముడు చెపిగిల్లె సమ్మానాము।
త్రంబుమైరాస్కంద ఈముంకుచేష్టలు ముఖములు లెక్కించెము.
నక్లేల జేతువురా వినాయకనీవు పొడుగుముక్కునకు